## రేషన్ బియ్యాన్ని పట్టుకున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు


స్వాధీనం చేసుకున్న బియ్యం లారీ

కదిరి, మార్చి 9 ప్రభాతవార్త
జిల్లా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు కదిరి మండలంలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామం లోగల ఇండస్ట్రియల్ ఏరియాలో అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎఫ్ బియ్యాన్ని దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం విజిలెన్స్ ఎస్పీ తిరుమలేశ్వరిరెడ్డి, డిఎస్పీ వీర రాఘవరెడ్డి పర్యవేక్షణలో సిఐ వి.వెంకటరమణ, ఏఓ వాసు ప్రకాష్, డిటి మనోహర్ బాషా, ఎంఆర్ఐలు వారికి వచ్చిన పక్కా సమాచారంతో ఉదయం 5 గంటల సమయంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో నిల్వ ఉంచిన 208.40 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ దాడుల్లో హర్షద్ అలీ, కడియాల సయ్యద్ ముస్తాక్, షేక్ అమానుల్లా, ఎం.షామీర్ బాషా అనే వ్యక్తులు ఈ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచారని వారు వెల్లడించారు. ప్రజా పంపిణీ బియ్యాన్ని తలుపుల, తనకల్లు గ్రామాల్లోగల రేషన్ కార్డు దారుల వద్ద నుంచి తక్కువ ధరకు సేకరించి కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తారన్న ఉద్దేశ్యంతో అక్రమంగా సేకరించి నిల్వ ఉంచిన బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరిపై 6ఎ కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన టిడిపి నాయకులు


ఎమ్మెల్సీ ఎన్నికలప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

కదిరి టౌన్, మార్చి 9 ప్రభాతవార్త
ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని 6, 8, 11, 24, 25, 29 వార్డులలో, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ సచివాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, ఎంపిడిఓ కార్యాలయాలు, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్‌బాబు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పెందుర్తి శ్రీనివాస్, టిడిపి నాయకులు డైమండ్ ఇర్ఫాన్, బండారు మనోహర్‌నాయుడులు ప్రతి కార్యాలయానికి తిరిగి టీడీపీ తరుపున పోటీ చేస్తున్న టిడిపి పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎ మ్మెల్సీకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## గళం ఎత్తే గొంతుక వెన్నపూస


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి శ్రేణులు

ఓబుళదేవరచెరువు, మార్చి 9, ప్రభాతవార్త : ప్రజా సమస్యలపై గళం ఎత్తే గొంతుక వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి అని పలువురు వైసిపి నాయకులు స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బాగంగా గురువారం మండలంలోని టి కుంట్లపల్లి, వెంకటాపురం పంచాతీలోని గ్రామాల్లో, బాబాసాహేబ్‌పల్లి, మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో వైసిపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి గతంలో జిల్లా పరిషత్ ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారన్నారు. అప్పట్లో ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం చేశారన్నారు. ఇలాంటి వ్యక్తులను శాసనమండలికి పంపితే ప్రజా సమస్యలు పరిష్కారం అవటమే కాక నిరుద్యోగ యువత సంక్షేమంపై పోరాటం చేస్తారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్య తా ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీ నర్లు క్రిష్ణారెడ్డి, రాజునాయుడు, వైసిపి నాయకులు లక్ష్మిరెడ్డి, వెంకటరెడ్డి, చెన్నారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్ నాయుడు, డీలర్ తాజుద్దీన్, రవీంద్రారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రాజేష్; రంగరాజు, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమంపై చొరవ చూపండి

### - రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్‌ను కోరిన డైరక్టర్ బాబా


రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్‌ను సన్మానిస్తున్న జౌళి బాబా

ఓబుళదేవరచెరువు, మార్చి 9, ప్రభాతవార్త : ముస్లిం మైనార్టీల సంక్షేమంపై ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ ఖాదర్‌బాషాను జిల్లా వక్ఫ్‌బోర్డు డైరక్టర్ జౌళి బాబా విన్నవించారు. గురువారం విజయవాడలోని ఛైర్మెన్ కార్యాలయంలో ఛైర్మెన్‌ను మర్యాదపూర్వకంగా కలసి మైనార్టీ సంక్షేమంపై చర్చించారు. సత్య సాయి జిల్లాలో మసీదులు, బరేల్ గ్రౌండ్ నిర్మాణాలకు నిధులు కేటాయించాలని కోరారు. మౌజన్‌లకు పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఛైర్మెన్‌కు శాలువకప్పి సన్మానించారు.

## ఐకెపి కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

ఓబుళదేవరచెరువు, మార్చి 9, ప్రభాతవార్త : మండల కేంద్రం లోని ఐకెపి కార్యాలయంలో గురు వారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను, ఎంపిడిఓ పోలప్ప, తహశీల్దార్ శ్రీధర్, ఎస్సై గోపి, ఏసి రామ్మో హన్, డిఆర్‌డిఏ డిపిఎమ్‌యు చిన్నవెంటప్ప, ఏపిఎం రమణప్ప, ఏడిసిసి బ్యాంకు మేనేజర్ కుసుమకుమారి, పల్లవి మండల సమాఖ్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మలు పాల్గొని మహిళల సాధికారత, మహిళల హక్కుల పరిరక్షణపై మహిళలకు వివరించారు. విశిష్ట సేవలు అందించిన పలువురు మహిళలను అభినందించి దుశ్శాలువలుతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఓ లీడర్లు, మండల సమాఖ్య సిబ్బంది, ఆనిమేటర్లు పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థికి అండగా ఉందాం


ప్రచార పత్రాలను అందజేసి ఓటును అభ్యర్థిస్తున్న వైసీపీ నాయకులు

నల్లమాడ మార్చి 09 ప్రభాతవార్త,
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అండగా నిలుద్దామని మండల కన్వీనర్ కుళ్ళాయ్‌నాయక్, ఎంపీపీ అంజీనాయక్, సర్పంచు నాగరాజులు తెలియ జేశారు. గురువారం నల్లమాడలో ఎంపీడీఓ కార్యాలయం, పంచాయితీ కారా ్యలయాల్లో ఎన్నికల ప్రచారం ఈ పార్టీ నాయకులు వెంకటరెడ్డి, రఘునాథరెడ్డి, నారాయణస్వామీ, చంద్రారెడ్డిలతో కలిసి నిర్వహించారు. వారు మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యతే ముద్దని రెండవ ప్రాధాన్యత ఆలోచనే వద్దని వారు కోరారు. జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాఠశాలల రూపురేఖలు మారాయని, నిరుద్యోగుల సమస్య తీర్చి సచివాలయ వ్యవస్థ ద్వార నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన జగనన్నకు అండగా నిలవాలని కోరారు.

## రైతు ఆత్మహత్యపై విచారణ

### - తహసిల్దార్ మధునాయక్


రైతు ఆత్మహత్యపై విఛారణ చేపడుతున్న తహసిల్దార్, వ్యవసాయ అధికారి

తనకల్లు, మార్చి 9, ప్రభాతవార్త:
మండల పరిధిలోకి కోటపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని దండు వారిపల్లి గ్రామ రైతు ఎస్. విదీష్ నాయుడు ఈ నెల 4వ తేదిన అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు పత్రికలో వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయమై రైతు ఆత్మహత్యపై మండల కమిటీ, తహసిల్దార్ మధునాయక్, మండల వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్ విదీష్‌నాయుడు యొక్క ఇంటిని పరిశీలించి ఆత్మహత్య గురించి విచారణ చేశారు. తదుపరి ఈ విచారణ వివరాలను నివేధిక రూపంలో పైఅధికారులకు తెలియజేస్తామని ఏఓ శ్రీహరినాయక్, తహసిల్దార్ మధునాయక్‌లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మునేనాయక్, విఏఏ రజిత, విఆర్‌ఓ నరసింహులు, విఆర్ఏ భాస్కర, విదీష్‌నాయుడు కుటుంబ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారలాంఛనాలతో దహన సంస్కారం


దహన సంస్కారాలు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు


మల్లికార్జున నాయుడు ఫైల్‌ఫోటో

తనకల్లు, మార్చి 9, ప్రభాతవార్త:
శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జుననాయుడు విధులలో భాగంగా కదిరి బ్రహోత్మవాలకు రావడంతో ఈ నెల 8వ తేది బుధవారం తిరుగు ప్రయాణంలో తనకల్లు సమీపంలో రోడ్డు ప్రమాధానికి గురై మరణించడం జరిగింది. మృతుడు మల్లికార్జుననాయుడు ఏఆర్‌పిసి 2081, 2013 బ్యాచ్‌కి చెందిన వాడు. అంత్యక్రియలు గురువారం తన స్వగ్రామము తోడేన్లగడ్డపల్లి నందు జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారిక లాంఛనాలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడ్మిన్ ఆర్ఐ టైటస్,కదిరి రూరల్ సిఐ శివశంకర్‌నాయక్, తనకల్లు ఎస్సైరామ్ భూపాల్, తమసిబ్బంది, ఆర్ఎస్ఐలు వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్, ఉమ్మడి అనతంపురం జిల్లా పోలీస్ అసోషియేషన్ సభ్యులు త్రిలోక్‌నాథ్ తేజ్ పాల్, సుధాకర్‌రెడ్డి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు


పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న పశువైద్యాధికారి

గాండ్లపెంట, మార్చి 9, ప్రభాతవార్త:
గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు చేపడుతున్నట్లు మండల పశువైద్యా ధికారి చెన్నకేశవులు తెలిపారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇటీవల పశువులకు గాలికుంటు వ్యాధి సోకుతున్నట్లు తెలియజేశారు. కావున గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు వెంటనే పాడి రైతులు టీకాలు వేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. గురువారం స్థానిక పశువైద్యశాలలో 128 పాడి ఆవులకు టీకాలు వేసినట్లు పశువైద్యా ధికారి తెలియజేశారు. కావున గాలికుంటు వ్యాధి పట్ల పాడిరైతులు అప్రమ త్తంగా ఉండాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపి అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపి నాయకులు

గాండ్లపెంట, మార్చి 9, ప్రభాతవార్త:
బీజేపి పార్టీ తరుపున పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న నగరూరి రాఘవేంద్రకు మద్దతుగా గురువారం సత్యసాయి జిల్లా బీజేపి అధ్యక్షుడు వజ్రభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నతపాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, గజ్జల చెన్నారెడ్డి, అక్షర అప్పర్, ప్రైమరీ పాఠశాలలను సందర్శించి పట్టభద్రుల ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులకు మొదటి ప్రాధాన్యత ఓటు రాఘవేంద్రకు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న పలు పట్టభద్రుల ఇళ్లకు వెళ్ళి మొదటి ప్రాధాన్యత ఓటు బీజేపి అభ్యర్థికి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి ఎన్నికల ఇంచార్జ్ హసనాపురం చంటీ, మండల బీజేపి అధ్యక్షులు దోనికొండ ఆనంద్, సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, జయరాం, ఆదిరెడ్డి, బాబు నాయక్, వెంకటేష్ నాయక్, శ్రీనివాసులు నాయక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సిపిఎం నాయకులు

నంబులపూలకుంట, మార్చి 9, ప్రభాతవార్త:
ఈ నెల 13న జరుగు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో పోతుల నాగరాజును గెలిపించాలని మండల కేంద్రంలోని పలు పాఠశాలలు, కార్యాలయాలు, సచివాలయంలో పలు వీధులలోని ప్రతి ఇంటికి వెళ్ళి పట్టభద్రులను కలిసి కరపత్రాలు,మోడల్ బ్యాలెట్ల్ అందజేసి మా మొదటి ప్రాధానితం ఓటు వేసే విజం చేకూర్చాలని, అలాగే అధికారమొచ్చి నాలుగు సంవత్సరాలైన ఇంతవరకు ఒక జాబ్ క్యాలెండర్ లేదు,ఒక డిఎస్సి లేదు,అధికారులకు వస్తే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉధ్యోగస్తుల్ని చేస్తామని చెప్పిన మాటలు మర్చి పోయింది ప్రభుత్వం. అదేవిధంగా పాత్రికేయులకు ఇంటి పట్టాలు గృహ నిర్మాణం చేపడుతామని చెప్పిన మాటలు మర్చి పోయిందని, ఇకనైనా పట్టభద్రులు స్పందించి పోతుల నాగరాజుకి మొదటి ఓటు వేసి ఆదరించాలని ఎమ్మెల్సీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో రైతు సంఘం నాయకులు బడాసుబ్బిరెడ్డి, నాగరాజు, నరసింహులు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించండి


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

నార్పల రూరల్, మార్చి 9 ప్రభాతవార్త
పశ్చిమరాయలసీమ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ ఎం ఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లా నాయకులు ఆలం వెంకటనర సానాయుడు ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి సూచనల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, నాలుగు సచివాలయాలు, మసీదుల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎర్రినాగప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ పిఎల్ లక్ష్మినారాయణ, తెలుగుయువత చంద్రబాబు, బిసి సెల్ ఉపాధ్యక్షులు ధనుంజయ, బూత్ ఇన్‌చార్జ్ నడిమిటి రాము, మురళి, చక్రవర్తి, గణేష్, హరీష్, మహేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి


హాజరైన గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యల్లనూరు, మార్చి 9 ప్రభాతవార్త
గర్భవతులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవా లని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్యం వైద్యాధికారి డాక్టర్ సాయినాగశ్రీ పేర్కొన్నా రు. స్థానిక పిహెచ్‌సిలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన 42 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భవతులు తీసుకోవాల్సిన పౌష్టికా హారం, జాగ్రత్తలు, సూచనలు తదితర విషయాలను వివరించారు. అదేవిధం గా వ్యక్తిగత పరిశుభ్రత, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత వల్ల కలిగే నష్టాలు, ఆసుపత్రిలో జరిగే ప్రసవాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియ చేశారు. రక్తహీనత కలిగిన గర ్భవతులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ నెల 14వతేదీన నిర్వహించనున్న నులిపురుగుల కార్యక్రమం గురించి తెలియచేశారు. వైద్యపరీక్షలకు హాజరైన గర్భవతులకు హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మి తన సొంత ఖర్చుతో భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈ కార ్యక్రమంలో ఎంపిహెచ్ఇఓ వీరనారాయణ, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, రాము, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎల్‌టి హరికృష్ణ, ఎఎన్ఎంలు సుమంత్, దిలీప్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భవతులకు వైద్యపరీక్షలు


గర్భవతికి పరీక్షలు చేస్తున్న డాక్టర్

యల్లనూరు, మార్చి 9 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం గర్భవతు లకు మండల వైద్యాధికారి డాక్టర్ లోకేష్‌కుమార్ వైద్యపరీక్షలు చేశారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హాజ రైన 60 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగం గా గర్భవతులకు బిపి, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భవతులకు ఐరన్, కాల్షియం మాత్రలు పంపిణీ చేయడంతో పాటు వారి బరువు, ఎత్తు సూచించారు. పిఎంఎస్ఎంఎ పథ కం ద్వారా మొ దటి సారి గర్భం దాల్చిన వారికి 5 వేల రూపాయల లబ్ది చేకూరుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆశాకార్యకర్తలు, ఆరోగ్య కార్య కర్తలు, ఎంఎల్‌హెచ్‌పిఎస్, సూపర్‌వైజర్లు, సిహెచ్ఒ మధుకుమారి పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు


శ్రీవేంకటరమణస్వామికి పూజలు చేసిన దృశ్యం

యల్లనూరు, మార్చి 9 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీ వేం కటరమణస్వామి వారి బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం అంకురార్పణ, ధ్వజారోహణం తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు సా ్వమివారికి అభిషేకా లు, అమ్మవారికి కుంకుమార్చన లు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అంకురార్పణ, ధ్వజారోహణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్స వాలు ప్రారంభం కావడంతో పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## నులిపురుగుల నివారణకు ప్రభుత్వం చర్యలు


అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ, తహశీల్దార్

యల్లనూరు, మార్చి 9 ప్రభాతవార్త
ఈ నెల 14వతేదీన జాతీయ నులిపురుగుల నివారణ నిర్మూలన దినోత్సవం సందర్భంగా పిల్లలకు నులిపు రుగుల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎంపిడిఓ కొండన్న, తహశీల్దార్ రమాదేవిలు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో 14వతేదీన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆ రోజు గైర్హాజరైన వారికి 18వతేదీన పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, ఎంఇఓ చంద్రశేఖర్, డాక్టర్ లోకేష్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు మనోహర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర ఎంఎల్‌సి అభ్యర్థి షేక్‌గైబువలి మండలంలో ప్రచారం


ఓట్లు అభ్యర్థిస్తున్న గైబువలి

యాడికి, మార్చి 9 ప్రభాతవార్త
పశ్చిమరాయలసీమ పట్టభద్రుల స్వతంత్ర ఎంఎల్‌సి అభ్యర్థి షేక్‌గైబువలికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పలువురు మండల కేంద్రంతో పాటు రాయలచెరువు గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రచారంలో స్వత్యంత్ర అభ్యర్థి షేక్‌గైబువలి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తిరిగి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ అందరికి అండగా వుంటానని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసి యేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జూటూరు అబ్దుల్‌రజాక్, యువయూత్ అధ్యక్షు లు మనోజ్‌కుమార్, యూత్ కోశాధికారి సర్దార్‌వలి, యూత్ నాయకులు బాష, తదితరులు పాల్గొన్నారు.

## తేదేపా ఎంఎల్‌సి అభ్యర్థి విజయం కొరకు నాయకలు విస్తృత ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న అశ్మిత్‌రెడ్డి

యాడికి, మార్చి 9 ప్రభాతవార్త
పశ్చిమరాయలసీమ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి గురువారం యాడికి పట్టణంలోని మెయిన్‌బజార్, రాఘవేంద్రకాలనీ, నారాయణస్వామికాలనీ, పలు పాఠశాలల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర భంగా అశ్మి త్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థులను కోరారు. మండల కేంద్రంలోని మూడు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ వారి క్షేమ సమాచా రాలు తెలుసుకుని వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. అనం తరం శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రుద్రమనాయుడు, కులశేఖర్, చరణ్, రవికుమార్‌రెడ్డి, నాగమునిరెడ్డి, శోభన్‌బాబు, జగన్‌మోహన్‌రెడ్డి, లోకనా థ్‌రెడ్డి, రాజశేఖర్, తాంద్ర విక్రమ్, మాజీ కన్వీనర్ మాదాల అనిల్, శ్యాంసుందర్, దేరంగుల నాగశేఖర్, మధురాజు, మెకానిక్ లక్ష్మణ్, రామచంద్రారెడ్డి, రాజారెడ్డి, నీలకంఠారెడ్డి, వెంకటరామిరెడ్డి, శరభారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11 నుంచి 23 వరకు మద్యం బంద్

అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో
ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్చి 11 సాయంత్రం 4:00 గటల నుంచి మార్చి 13 సాయం త్రం 4 :00 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా మద్యం షాపులు, బార్లు, కల్లు దుకాణా లు, ఇతర మద్యం కౌంటర్లు మూసివేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు జారీ చేస్తూ జిల్లా గెజిట్ విడుదల చేశారు. కౌంటింగ్ సందర్భంగా జెఎన్‌టియుకు 5కి.మీ.పరిధిలో మార్చి 16వ తేదిన ఉంచి కౌంటింగ్ పూర్తయ్యే వరకు మద్యం అమ్మకాలపై నిషేదం ఉంటుందని అందులో పేర్కొన్నారు.

## వైసీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

### చివరి రోజు విస్తృత ప్రచారం చేపట్టండి

### - వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య


మాట్లాడుతున్న పైలా నరసింహయ్య

అనంతపురం సిటీ, మార్చి 9 ప్రభాతవార్త
ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేద్దామని పార్టీ శ్రేణులకు వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఆర్టిసి రీజనల్ ఛైర్మన్ మాల్యవంతం మంజుల, అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఎగ్గుల శ్రీనివాసులు, శ్రీదేవి, మహిళా విభాగం నగరాధ్యక్షురాలు కృష్ణవేణితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలకు శుక్రవారం సాయంత్రం వరకు ప్రచార గడువు ముగుస్తున్నందున చివరి రోజు జిల్లాలోని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలంతా పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం విస్తృత ప్రచారం నిర్వహిం చాలని సూచించారు. మీమీ పరిధిలోని పాఠశాలలు, సచివాలయాలతోపాటు పట్టభద్రులను కలిసి వైకాపా అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయిం చేలా చూడాలని కోరారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా పార్టీ నేతలంతా సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. సమావేశంలో వైసిపి నేతలు రామచంద్రారెడ్డి, మహిళా నేత శోభ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతత ఆనందం కొరకు సీమంతం కార్యక్రమం


సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో
ప్రతి మహిళ మాతృత్వం అన్నది దేవుడిచ్చిన వరమని గర్భవతిగా ఆమె 9 నెలలు చక్కటి పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలు ప్రశాంతంగా ఉండి మానసిక ఆనందం, ఆహ్లాదకరం ఉన్నప్పుడు పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అటువంటి గర్భవతులు ఆనందంగా ఉంచడం కొరకే మన పూర్వికులు సీమంతం కార్యక్రమం ఏర్పాటు చేశారని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సాయిట్రస్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని సామూహిక సీమంతం కార్యక్రమం 40 మందికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవితోపాటు అసిస్టెంట్ ఆర్ఎంఓ డాక్టర్ సునీత లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పద్మలత, గొంది నగేష్, సంధ్య, సాయిట్రస్టు సభ్యులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు వర్చువల్ సమావేశం



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, మార్చి 9 ప్రభాతవార్త
కర్ణాటక రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల ను దృష్టిలో ఉంచుకుని అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు వర్చువల్ సమావేశం నిర్వహించారు. కర్ణాటకలో చిత్రదుర్గ అధికారులతో పాటు అనంతపురం జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి, కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయం నుంచి వేరువేరుగా పల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

### - ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

రాప్తాడు, మార్చి 9 ప్రభాతవార్త
పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రా రెడ్డిని గెలిపించాలని ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారా యణరెడ్డి, మండల కన్వీనర్ జూటూరు శేఖర్ పట్టభద్రులను కోరారు. రాప్తాడు మండల పరిధిలోని పాలచర్ల వరి మడుగు భోగినేపల్లి పంచాయితీలలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి


ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నేతలు

రాప్తాడు, మార్చి 9 ప్రభాతవార్త
మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు మండల పరిధిలోని గొల్లపల్లి, హంపాపురం, రామనేపల్లి, మరూర్, చెర్లోపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, బోయ రామకృష్ణ, పెద్ద చెన్నారెడ్డి, ఎంపిటిసి జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజా సంక్షేమ యాత్రకు సంఘీభావం తెలిపిన తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి

శింగనమల, మార్చి 9 ప్రభాతవార్త
శింగనమల నియోజకవర్గం వైఎస్‌ఆర్‌సిపి యూత్ నాయకులు తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి, పెద్దపప్పూరులో ప్రజా సంక్షేమ యాత్ర చేస్తున్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని కలిశారు. తరిమెల వంశీగోకుల్‌రెడ్డి మాట్లాడుతూ.. కేతిరెడ్డి పెద్దారెడ్డి తనకంటే చిన్న వాళ్లను కూడా అన్నా అంటూ గౌరవంగా సంబోధిస్తాడు. అందరినీ కలుపుకునిపోయే మాస్ ఈడర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామకృష్ణ, పప్పూరు మధురెడ్డి, మాజీ సర ్పంచు ఆదినారాయణ, రాచేపల్లి ఉప సర్పంచు గంగిరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, ఓబులేసు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎంఎల్‌సి అభ్యర్థి తరుపున ప్రచారం నిర్వహించిన వైసిపి నాయకులు

అమడగూరు, మార్చి 9 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని వివిధ సచివాలయాల్లో గురువారం వైసిపి నాయకులు, కార్యకర్తలు పర్యటిస్తూ ప్రస్తుతం జరగనున్న పశ్చిమరాయలసీమ పట్టభద్రుల వైకాపా ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులకు తమ ఓటుతో సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి సహకారంతో గ్రామాల్లో సచివాలయాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా చాలా మంది గ్రాడ్యుయేట్స్‌కు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వున్నాయన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు అందరూ సంతోషంగా వున్నారని వారు తెలియచేశారు.

06ATP27_06ATP27.qxd 09-03-2023 PM 10:46 Page 1



# వైభవంగా కాటికోటేశ్వరుని పరుస

## భక్తులతో కిటకిటాడిన క్షేత్రం


క్షేత్రం నుండి మూలస్థానానికి పయనమైన ప్రభ


పూజలలో పాల్గొన్న సిఐ, ఎస్ఐ

**బత్తలపల్లి, మార్చి 9 ప్రభాతవార్త :** కాటికోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం భక్తజన సందోహం మధ్య పరుస వైభవంగా జరిగింది. బుధవారం రాత్రి నుండి గురువారం సాయంత్రం వరకు భక్తులు క్షేత్రానికి పోటెత్తారు. బుధవారం అర్ధరాత్రి లంకాదహనం ముగియడంతో ప్రధాన ఘట్టం పూర్తయ్యింది. ఉత్సవాలలో మూడవరోజున గురువారం నాడు పరుస వైభవంగా జరిగింది. భక్తులు ఎడ్లబండ్లను అందంగా అలంకరించి కొండచుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామి వారి మొక్కులు చెల్లించుకున్నారు. క్షేత్రంలోని దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పరుస సందర్భంగా క్షేత్రంలో వెలసిన దుకాణాలలో భక్తులు వస్తువులను కొనేందుకు ఎగబడ్డారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం 7గంటలకు స్వామి మూలస్థానమైన ముష్టూరుకు ప్రభను తరలించారు. అనంతరం ప్రభను గ్రామంలో ఊరేగించడంతో ఉత్సవాలు ముగిసాయి. శుక్రవారం మారుపూజ అనంతరం జంతుబలులు నిర్వహిస్తారు. దీంతో బ్రహ్మోత్సవాలు పూర్తవుతాయి. ధర్మవరం సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ శ్రీహర్షలు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## గవిమఠం హుండీల ఆదాయం రూ.88,275

### -7 నెలల కాలానికి సమకూరిన వైనం

**ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త :** పట్టణంలోగల శ్రీ గవిమఠ సంస్థానం హుండీ ఆదాయం 88,275 రూపాయలు సమకూరింది. అనవాయితీ మేరకు బ్రహ్మోత్సవాల అనంతరం గురువారం గవిమఠం సహాయ కమీషనర్, మేనేజర్ కె.చిట్టెమ్మ ఆధ్వర్యంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ (ఉండబండ వీరభద్రస్వామి ఆలయ ఈఓ) సాకే రమేష్‌బాబు పర్యవేక్షణలో హుండీలను లెక్కించారు. భక్తులు గవిమఠంలోని శ్రీ గవిసిద్దేశ్వరస్వామి, శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి, తొలి పీఠాధిపతి కర్త్య శ్రీ కరిబసవరాజేంద్ర మహాస్వామి ఆలయాల్లోని మూడు హుండీల్లో గత ఏడాది సెప్టెంబర్ 21 నుండి 2023 మార్చి 9 వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని మఠం సహాయ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠం అర్చకులు విరుపాక్షి, సిబ్బంది పాల్గొన్నారు.

## హామీ పత్రాలిచ్చిన 566 మందికి వెంటనే పట్టాలు పంపిణీ చేయండి

### - రెవిన్యూ అధికారులను కోరిన అధికార వైసీపీ ఎంపీటీసీ సభ్యుడు

### - మండల సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యుల ఆవేదన


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చందా చంద్రమ్మ

**ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త :** ఇంటి పట్టాల పంపిణీ కోసం సేకరించిన భూమి కోర్టు కేసుల్లో ఉందంటూ రెండేళ్ల క్రితం పట్టణంలోని 566 మంది లబ్దిదారులకు హామీ పత్రాలు పంపిణీ చేశారని వారికి వెంటనే పట్టాలు పంపిణీ చేసి స్థలాలు చూపాలని అధికార వైసీపీ ఎంపీటీసీ సభ్యుడు జి.వన్నూరుసాబ్ రెవిన్యూ అధికారులను కోరారు. తాము ఎక్కడికెళ్లినా హామీ పత్రాలు పొందిన లబ్దిదారులు పట్టాలెప్పుడిస్తారని అడుగుతున్నారని వారికి ఏం సమాధానం చెప్పాలో అర్థం కావడంలేదన్నారు.


సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఉరవకొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చందా చంద్రమ్మ అధ్యక్షతన జరుగగా ఎంపీడీఓ చంద్రమౌళి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్ వివిధ శాఖల మండలస్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరయ్యారు. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఇంటి పట్టాల సమస్యపై ఎంపీటీసీ వన్నూరుసాబ్ తహశీల్దార్‌ను ప్రశ్నించగా ఎంపీపీ కూడా స్వరం కలిపారు. దీంతో తహశీల్దార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని ముగిసిన తరువాత ఆ లబ్దిదారుల అర్హతపై సిక్స్ టైమ్ వ్యాలిడేషన్ చేయించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో ఎంపీటీసీ స్పందిస్తూ ఇదివరకే అర్హులుగా గుర్తించి హామీ పత్రాలిచ్చిన వారి అర్హతపై విచారణ చేయడమేంటని అభ్యంతరం తెలిపారు. మండల కోఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్ మాట్లాడుతూ ఉరవకొండలో రేషన్ బియ్యం పంపిణీ అస్తవ్యస్థంగా ఉందని సగానికి సగం మందికి బియ్యం అందడంలేదని ఇక చక్కెర, బ్యాళ్ల పంపిణీ ఊసే లేకుండా పోయిందన్నారు. రేషన్ కార్డు స్ప్లిట్టింగ్ ఆప్షన్ ఇప్పుడు లైవ్‌లో ఉందని దీని గూర్చి అవగాహన కార్యక్రమాలు పెట్టాలన్నారు. సమావేశం ప్రారంభంలో ఎంపీడీఓ చంద్రమౌళి మాట్లాడుతూ మండల మీటింగ్ తేదీ ప్రకటించి నోటీసు అందించిన తరువాత మళ్లీ మళ్లీ మీటింగ్ ఉందని ప్రగతి నివేదికలు ఇవ్వాలని ఎవరికీ గూర్తు చేయమని ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే సమావేశంలో సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడానికి వీలుంటుందన్నారు. మండలాన్ని జిల్లాలోనే టాప్ 1లో నిలపడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌డీటీ డి.రమేష్‌బాబు, మండల ఇంజనీర్ మధుసూదన్‌రావు, ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప, మండల వ్యవసాయాధికారి జి.శశికళ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమిదా, రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారిని డాక్టర్ పావని, ఎన్ఆర్ఈజీఎస్, హౌసింగ్, ఐసీడీఎస్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొనగా సమావేశానికి కేవలం ఉరవకొండ, రేణిమాకులపల్లి, చిన్నముష్టూరు గ్రామాల సర్పంచులు మా త్రమే హాజరు కావడం విశేషం.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ముమ్మర ప్రచారం


టిడిపి నాయకులు ప్రచార దృశ్యం

**అమరాపురం, మార్చి 9 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కార్యదర్శి కె. నరసింహామూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, మండల కన్వీనర్ గణష్‌లు కోరారు. మండలంలోని నిద్రగట్ట, హేమావతి, శివరం తదితర గ్రామ పంచాయతీల్లో పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుకు మద్దతు పలికి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి నవీన్‌కుమార్, పార్ల మెంటు తెలుగు యువత ఉపాధ్యఓఉలు రఘు, సర్పంచ్ లోకేష్, వాల్మీకి సాధికార సమితి కార్యదర్శి మంజునాథ్, మైనార్టీ నాయకుడు దాదాపీర్ లు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటిప్రాధాన్యత ఓటుతో ఆశీర్వదించండి

### - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**పెనుకొండ, మార్చి 9 ప్రభాత వార్త :** పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వై ఎస్ ఆర్ సి పి అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ లాయర్లను అభ్యర్థించారు. గురువారం పెనుకొండ కోర్టు బారురూంలో లాయర్లతో ఆయన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో పోటీ చేయుచున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బార్ అసోషియేషన్ తరపున ఎమ్మెల్యేను పూలమాల వేసి దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారుకు ఘన సన్మానం


తహశీల్దారును సన్మానిస్తున్న దృశ్యం

**పెనుకొండ, మార్చి 9 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా నమామి గంగే జిల్లా కన్వీనర్ అమృత యాదవ్ ఆధ్వర్యంలో తహశీల్దారు స్వర్ణలతను గురువారం ఘనంగా సన్మానించారు. అదే విధంగా డిప్యూటీ తహశీల్దారు ప్రభావతమ్మ, శాంతినికేతన్ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లాకార్యవర్గ సభ్యురాలు సుభద్రమ్మ, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ముత్యాలమ్మ,మండల ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, మండల ఓబిసి అధ్యక్షుడుగోవిందు, బిజెపి సీనియర్ నాయకుడు అంబాజీరావు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయండి

### - జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ పార్థసారధి


ఓటర్లను ఓటు అడుగుతున్న జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ పార్థసారధి

**మడకశిర టౌన్, మార్చి 9 ప్రభాత వార్త :** మండల పరిధిలోని వ్యవసాయ ఎన్జీరంగా ఇంజినీరింగ్ కాలేజీ యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి బిజెపి తరుపున ఎన్నికల బరిలో నిలిచిన నగరూరు రాఘవేంద్రకు ప్రాధాన్యత ఓటు వేయాలని జిల్లాఎన్నికల ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి పిడి.పార్థసారది అభ్యర్థించారు. కిసాన్ మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలోయూనివర్సిటీ ప్రొఫెసర్లు లెక్చర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకు వేసి గెలిపించాలని పేర్కొన్నారు. నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. బిజెపికి మద్దతుగా గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ విలువైన ఓటును బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, మంజు, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, పట్టణ ట్రెజరర్ కె.ఆర్‌వి.గుప్తా, పెన్నప్ప, ప్రభు, రాము, నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడి పార్థసారధి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంతో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. కావున ప్రతి ఓటర్ తమ అమూల్యమైన ఓటును రాఘవేంద్ర నగరూరుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## 50వేలు ఎత్తుకెళ్లింది.. అని ఫిర్యాదు

**అగళి, మార్చి 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జంగమరపల్లి గ్రామానికి చెందిన ఐకెపి వెలుగు సంఘం బసవేశ్వర సంఘంలో 50వేల రూపాయలను పల్లవి అనే మహిళ సంఘంలో ప్రెసిడెంట్‌గా ఉండి సంఘం డబ్బులను చెప్పాపెట్టకుండా ఎత్తుకెళ్లినట్లు మిగతా సంఘం సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘ సభ్యులు రికవరీ చేయమని 50వేలు ఇస్తే ఆ డబ్బులను నొక్కేసిందని, 3వ తేదీ సంఘంలోని డబ్బులను తీసుకెళ్లిందని, అప్పటి నుంచి ఆచూకీ లేదని ఫిర్యాదు చేశారు. మిగతా సంఘ సభ్యులు గిరిజమ్మ, రూప, నేత్రావతి, మంజుళ, ఆశారాణి, భాగ్యమ్మ తదితరులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పైసాపైసా కూడబెట్టి సంఘం నడుపుతున్నామని, బ్యాంకులో అప్పులు తీసుకుని స్వయంగా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ప్రతి నెలా సమావేశం నిర్వహించి సంఘంలో తీసుకున్న డబ్బును చెల్లిస్తున్నామని రికవరీ చేయమని ఇస్తే 50వేలు ఎత్తుకెళ్లడం ఎంత వరకు సబబని తమకు న్యాయం చేయాలని సంఘం సభ్యులు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## భూమిరెడ్డిని బలపర్చండి


ప్రచారం నిర్వహిస్తున్న తేదేపా నాయకులు

**అగళి, మార్చి 9 ప్రభాతవార్త :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరుపున భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నారని, అతనికి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని తెలుగు దేశం పార్టీ నాయకులు జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, శ్రీనివాస్, శివకుమార్, తిప్పేస్వామి, జయరామ్, నారాయణప్ప, మీసే నాగరాజు, హనుమంతరాయ, రంగ తదితరులు ప్రచారం నిర్వహించారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం దౌర్జన్యకాండ రాష్ట్రంలో కొనసాగుతోందని, పేదలు నిత్యావసరాలను కొనలేని స్థితిలో ఉన్నారని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ కార్పోరేషన్లను తొలగించారని, ఎన్నికల్లో 45 ఏళ్లకే పెన్షన్లని మోసం చేశారని విమర్శించారు. సంక్రాంతి కానుక, రంజాన్ తోఫాలాంటి, అన్నా క్యాంటీన్లను ఎత్తివేశారని, కావున గ్రాడ్యుయేట్ ఓ టర్లు తప్పనిసరిగా భూమిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాని ప్రచారం నిర్వహించారు.

## శ్రీ లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే


శ్రీ లక్ష్మినరసింహస్వామిను దర్శించుకొంటున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, మార్చి 9 ప్రభాతార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి వారిని గురువారం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ అర్చకులతోకలిసి ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే శ్రీవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించగా ఆయన్ను సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందించారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పిటిసి


డాక్టర్‌తో మాట్లాడుతున్న జడ్పిటిసి

**అగళి, మార్చి 9 ప్రభాతవార్త :** అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జడ్పిటిసి ఉమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలను, మందుల వివరాలను డాక్టర్ గాయత్రిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా అగళి మండలం పూర్తిగా కర్ణాటక సరిహద్దు మండలం అని ఇక్కడ వైద్యం కోసం రాత్రివేళల్లో కర్ణాటక ఆసుపత్రులను సందర్శించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అందులో భాగంగా అగళి ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలూ సేవలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది కానీ, ఇక్కడ ఎందుకు సేవలు ప్రారంభం కాలేదని జడ్పిటిసి అడగగా స్టాఫ్ నర్స్ కొరత వల్ల 24 గంటల సేవలను ప్రారంభించలేదని డాక్టర్‌గాయత్రి తెలిపారు. అందుకు జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ.. డిఎం అండ్ హెచ్ఓతో సిబ్బంది కొరతను తీర్చాలని మాట్లాడుతామని తెలిపారు. వీరి వెంట మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్‌కుమారస్వామి, నాయకులు శివకుమార్, నారాయణప్ప, హనుమంతరాయ తదితరులు ఉన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికాంరలోకి రావడం ఖాయం

### - ఎమ్మెల్యే వెంకటరమణప్ప


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట రమణప్ప

**పావగడ, మార్చి 9 ప్రభాతవార్త :** 2023 మే నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని స్తానిక ఎమ్మెల్యే వెంకటరమణప్ప ధీమా వ్యక్తం చేశ్వారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని లబ్దిదారులకు మున్సిపాలిటీ ప్రాంగణంలో సౌలభ్యాల పత్రాలను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. 75 మందికి ఇళ్ల నిర్మాణాలకు రుణాలు మంజూరు చేశారు. వంద మందికి ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కుట్టు మిషన్ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని తమ పిల్లలను విద్యా వంతులను చేయాలని సూచించారు. నాగలమడక నుంచి పట్టణంలోని చాకలికుంటకు నీటిని వదిలి పట్టణంలోని నీటి సమస్య లేకుండా చేశామన్నారు. తాలూకాలో ఇంకా అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు ధనలక్ష్మి, కౌన్సిలర్లు సుదేష్‌బాబు, రాజేష , వెంకటరమణ, నాగభూషణరెడ్డి, ఇమ్రాన్, వేలు రాజు, మున్సిపల్ ఉపాధ్యక్షురాలు శశికళా బాలాజీ, చీఫ్ ఆఫీసర్ జగ్గారెడ్డి, హెల్త్ ఇన్స్‌పెక్టర్ శంషు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీణాకుమారి, సుమ, అనిల్, విశ్వనాథ్, అలీ, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రధాన్యత ఓటు వేయండి


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే టిటిడి అబ్జర్వర్

**అమరాపురం, మార్చి 9 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రధాన్యత ఓటు వేయాలని నియోజకవర్గ పరిశీలకులు పోకులఅశోక్‌కుమార్, నియోకవర్గశాసన సభ్యులు డాక్టర్ తిప్పేస్వామి కోరారు. మండల కేంద్రంలోని శ్రీ సాయి విద్యానికేతన్ వాసవీ విద్యామందిరం, ప్రభుత్వ జూనియర్ జూనియర్ కళాశాల నందు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌న్ మోహన్‌రెడ్డి రాష్ట్రఅభివృద్ధికి అనేక సంక్షేమపథకాలను తీసుకోచ్చినట్లు వారు తెలిపారు. కావునా పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆలోచించి వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి మద్దతు పలుకాలని వారుకోరారు. ఈ కార్యక్రమం నందు వైసీపీ నాయకులు తిరుపతి లక్ష్మీపతి, గోరంట్ల సురేష్‌రెడ్డి, వక్కలిగ కార్పోరేషన్ డైరెక్టర్ రాజేశ్వరీ శంకర్‌రెడ్డి, ఎంపిపి ఈరన్న, జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైస్ ఎంపిపిలు కృష్ణమూర్తి, రంజీత్‌కుమార్, సింగిల్ విండో అధ్యక్షులు చిక్కన్న, సచివాలయాల మండల కనీ ్వనర్ శ్రీనివాసరెడ్డి, సచివాలయ కన్వీనర్లు రంగనాథ్, ప్రసాద్, కెంచెప్ప, డీలర్ తిప్పేస్వామి, మంజు పాల్గొన్నారు.

## బిజేపి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


ప్రచారం చేస్తున్న బిజేపి నాయకులు

**మడకశిర మార్చి 09 ప్రభాతవార్త;** బిజేపి జిల్లా ఎన్నికల ఇంఛార్జ్ పార్థసారధి తో కలసి బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎన్ . చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం బిజేపి నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని స్థానిక వ్యవసాయ ఎన్జీరంగా ఇంజనీరింగ్ కాలేజ్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలసి బిజేపి తరపున ఎన్నికల బరిలో నిలిచిన నగరూరు రాఘవేంద్రు ప్రాధాన్యత ఓటు వేయాలని జిల్లా ఎన్నికల ఇంఛార్జ్ ప్రధాన కార్యదర్శి పిడి.పార్థసారథి అభ్యర్థించారు. ఈసందర్భంగా పిడి.పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంతో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. కావున ప్రతి ఓటరు ఈమ అమూల్యమైన ఓటును రాఘవేంద్ర నగరూరుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ ఓటును వినియోగించుకోవాలని ఓటును ఎలా వెయ్యాలో అవగాహన కల్పిస్తూ మొదటి ప్రాధాన్యత ఓటును భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకు వేయాలని యూనివర్సిటీ ప్రొఫెసర్లు లెక్చరర్లను చంద్రశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి,మంజు, పట్టణ కోశాధికారి కెఆర్వీ గుప్తా, మండల ప్రధానకార్యదర్శి సుబ్బరాయుడు, మండల కార్యదర్శి పెన్నప్ప, ప్రభు,రాము, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11 నుండి హజరత్ సయ్యద్‌షామస్తాన్ వలి ఉరుసు ప్రారంభం



**కొత్తచెరువు, మార్చి 09, ప్రభాతవార్త :** ఈ నెల 11 నుండి మండల కేంద్రమైన కొత్తచెరువులో వెలసిన హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి 120వ ఉరుసు మహోత్సవాలు ప్రారంభమౌతాయని దర్గాకమిటీ మేనేజర్, అటాచ్డ్ ఇన్‌స్టూషన్స్ ముతవల్లి కె.అతావుర్ రహిమాన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 11వ తేది శనివారం సాయంత్రం 05:30 గంటలకు చాదర్ గలఫ్‌ఎక్కించుట, రాత్రి 10గంటలకు గంధం పూజ, 12వ తేది ఆదివారం రాత్రి 09:00 గంటలకు దీపారాధన, 13వ తేది సోమవారం రాత్రి 09 గంటలకు జియారత్ అనంతరం ఖవాలీ కార్యక్రమం జరుపబడునని, కావున ఎప్పటి వలనే ఈ సంవత్సరం కూడా హిందూ,ముస్లిం సోదరులు కలసి హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి ఉరుసు మహోత్సవంలో పాల్గొని ఆయన కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# రొద్దం మండలంలో వైసీపీ ఎమ్మెల్సీల గెలుపు కోసం ఎమ్మెల్యే ముమ్మర ప్రచారం


ఓటర్లను అభ్యర్థిస్తున్న వైసీపీ శ్రేణులు

**రొద్దం, మార్చి 9 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి ల గెలుపు కోసం పెనుకొండ మ్మెల్యే శంకర్‌నారాయణ ఆదేశాల మేరకు వైసీపీ శ్రేణులతో కలిసి రొద్దం మండలంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం రొద్దం మండలం లోని బూచెర్ల, యంపిపి స్కూల్, కంచి సముద్రం,యంపిపి స్కూల్, కోగిర యంపిపి స్కూల్ పాతర్లపల్లి ,పెద్ద కోడిపల్లి ఎంపిపి స్కూల్, రొద్దం ఎంపిపి స్కూల్, తదితర పాఠశాలల్లోకి వెళ్లి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రశేఖర్, స్వచ్ఛాంద్ర కార్పోరేషన్ రా ష్ట్ర డైరెక్టర్ బి. నారాయణరెడ్డి, సాంస్కృతికి విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, సచివాలయాల సమన్వయకర్త ఆర్‌ఏ. రవిశేఖర్‌రెడ్డి, శంకర, నరసింహులు, సర్పంచులు గంగాధర్, సోమిరెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భవతులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి- వైద్యులు జగదీష్


భోజనం అందజేస్తున్న వైద్యులు

**రొద్దం, మార్చి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యులు జగదీష్ ప్రధాన మంత్రి మాతృత్వ సంక్షరణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు జగదీష్ 96 మంది గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు. ఇద్దరి గర్భవతులను మెరుగైన వైద్య సేవల కోసం రెఫర్ చేశారు. అలాగే 19 మంది గర్భవతులను స్కానింగ్‌కు రెఫర్ చేశారు. అనంతరం వైద్యులు జగదీష్ గర్భం దాల్చిన మహిళలను సమావేశ పర్చి సీజన్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు ధరి చేరవన్నారు. అలాగే గర్భం దాల్చిన మహిళలు క్రమం తప్పకుండా ప్రథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అలాగే ఆకు కూరలు, కూరగాయలతో చేసిన వంటకాలను ఎక్కువగా సేవించాలన్నారు. అలాగే అంగన్‌వాడీ సెంట ర్లలో అందించి పౌష్టికాహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాల న్నారు. ఏమైనా చిన్న పాటి అనారోగ్యానికి గురైనా వెంటనే ఏఎన్ఎంకు, యంఎల్‌హెచ్‌పినిగాని డాక్టర్ కు కానీ ఫోన్ చేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన గర్భవతులకు రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గర్భవతులు వైద్యులు జగదీష్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ఎల్‌పీ సిబ్బంది , సూపర్‌వైజర్ సిబ్బంది, మగ ఆరోగ్య సహాయకులు ల్యాబ్ టెక్నిషియన్ ఆశా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగుల నిరసన


మున్సిపల్ ఉద్యోగులు నిరసన చేస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 9 ప్రభాతవార్త :** ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వక్తం చేశారు. రావాల్సిన డిఎ బకాయిలు చెల్లించాలని, క్రమం తప్పకుండా గ్రాడ్యువిటి చెల్లించాలని, నూతన పిఆర్‌సి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో అధ్యక్షులు షెక్షావలి, నాయకులు చంద్రశేఖర్, మురళి, సతీష్, రెడ్డి, తమీమ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో పెన్షనర్ల ఆందోళన


పెన్షనర్లు ఆందోళన చేస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 9 ప్రభాతవార్త :** పెన్షనర్లకు ప్రభుత్వేతరుల మేరకు 2018 నుండి బకాయి వున్న డిఆర్ అరియర్లు ప్రస్తుతం బకాయి వున్న డిఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 11వ పిఆర్‌సిలో వున్న పలు అసంబద్ధతల సవరణకు అనామలిస్ కమిటీ ఏర్పాటు చేయాలని 12వ పే కమీషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో వున్న బిల్లులు తక్షణం చెల్లించాలన్నారు. అనంతం తహశీల్దార్ మహబూబ్‌బాష, ట్రెజరర్ అధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అబుబకర్, కార్యదర్శి జెన్నే కుళ్లాయిబాబు, కోశాధికారి ఫక్రుద్దీన్, నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, షెక్షావలి, మద్దిలేటి, రామ్మోహన్, స్వర్ణాంబ, మాబుసాబు, స్వామిదాస్, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల భవిష్యత్తు బాగుండాలంటే తేదేపాతోనే సాధ్యం

### - ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపి నిమ్మల, సవితమ్మ


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి

**గోరంట్ల, మార్చి 9 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉద్యోగుల భవిష్యత్తు బాగుండాలంటే అది చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప పేర్కొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపి నిమ్మల

పట్టణంలో మాజీ ఎంపి కిష్టప్ప నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిమ్మల కిష్టప్ప, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ ఛైర్మన్ సవితమ్మలు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో ఒక లక్ష 8 వేల ఉపాధ్యాయ పోస్టులు, 55 వేల వాలంటీర్ పోస్టులు భర్తీ చేశారని ఉపాధ్యాయులకు సిపిఎస్ అమలు చేశారని ఉద్యోగుల భవిష్యత్తు బాగుండాలంటే పశ్చిమరాయలసీమ పట్ట భద్రుల ఎన్నికల్లో తేదేపా అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అదేవిధంగా దాదాపు ఫోన్ ద్వారా 1500 మంది గ్రాడ్యుయేషన్లతో ఓటును అభ్యర్థించామని మండలంలోని గోరంట్ల, మలసముద్రం, వానవోలు, గౌనివారిపల్లి, బూదిలి, మల్లాపల్లి పంచాయతీల్లో ప్రభుత్వ పాఠశాలలతో పాటు సచివాలయాల్లో మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, సవితమ్మలు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, నిమ్మల శ్రీధర్, సుబ్బు, హంపయ్య, నరసింహులు, సన్న, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించండి

-రాకెట్లలో వైసీపీ నాయకులు విస్తృత ప్రచారం



జెడ్పీ హైస్కూల్‌లో ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు

**ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు వైసీపీ బలపరుస్తున్న అభ్యర్థులు వెన్నపూస రవీంద్రరెడ్డి, రామచంద్రారెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని పెన్నహోబిళం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ యం.అశోక్‌కుమార్ కోరారు. గురువారం ఆయన స్థానిక నాయకులతో కలిసి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో కరపత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓటు వేయాలని కోరారు.

## లారీ ఢీకొనడంతో బోల్తాపడిన ట్రాక్టర్

-వేల్పుమడుగు గ్రామానికి చెందిన నలుగురికి గాయాలు

-ఒకరి పరిస్థితి ఆందోళనకరం, జిల్లా కేంద్రానికి తరలింపు



తీవ్రంగా గాయపడిన రైతు నారాయణస్వామి,గాయపడిన వారి దృశ్యాలు

**ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త :** పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి వ్యవసాయ మార్కెట్ యార్డు చెక్‌పోస్టువద్ద గురువారం మధ్యాన్నం ట్రాక్టర్ బోల్తాపడి జరిగిన ప్రమాదంలో ట్రాక్టర్‌లో వెళుతున్న నలుగురు గాయపడ్డారు. పోలీసులు, బాధితుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...విడపనకల్లు మండలం వేల్పుమడుగు గ్రామానికి చెందిన రైతు నారాయణస్వామి ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామం నుండి వేరుశెనగ పొట్టును కొనగోలుచేసి ట్రాక్టర్‌లో స్వగ్రామానికి తరలిస్తుండగా ట్రాక్టర్ చెక్‌పోస్టు సమీపంలోకి చేరుకోగానే వెనుకవైపు నుండి వేగంగా వచ్చిన లారీ బలంగా ఢీకొని ఆగకుండా వెళ్లిపోవడంతో ట్రాక్టర్ ఒక్కసారిగా రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తాపడింది. దీంతో ట్రాక్టర్‌లోవున్న రైతు నారాయణస్వామికు తీవ్ర గాయాలుకాగా ట్రాక్టర్ డ్రైవర్ సుధాకర్, మరో ఇద్దరు కూలీలు బసవరాజు, నారాయణప్పలకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని జానకిరామయ్య చారిటబుల్ ట్రస్టు అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన నారాయణస్వామిను ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 11న ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడ్డ వాహనాల వేలం

-ఉరవకొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ బి.మారుతీరావు

**ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త :** ఈనెల 11వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు ఉరవకొండ సెబ్ స్టేషన్‌లో ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన వాహనాల వేలం వేయడం జరుగుతుందని ఉరవకొండ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ బి.మారుతీరావు గురువారం ఒక ప్రకటన తెలిపారు. వేలాల్లో పాల్గొనదలచినవారు 3,000 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

## పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బందికి బట్టలు, వస్తువుల పంపిణీ

-హాజరైన సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్



పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త :** ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, శానిటరీ మేస్త్రీలకు సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ బట్టలు, పారలు, చెప్పులు, సబ్బులను పంపిణీ చేశారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఒక్కొక్క కార్మికునికి రెండు జతల బట్టలు, చెప్పులు అందజేశారు. ప్రతి ఏడాది దసరా సమయంలోనే వాటిని కార్మికులకు అందించడం జరుగుతుందని ఈ ఏడాది కొంత ఆలస్యమైందని కార్యదర్శి తెలిపారు.

## ప్రతినెలా 1వ తేదీన పెన్షన్ ఖాతాలో జమచేసి ఒత్తిడిని దూరం చేయండి

-తహశీల్దార్, సబ్ ట్రెజరీ కార్యాలయాల ముందు పెన్షనర్ల ఆందోళన



తహశీల్దార్ కు వినతిపత్రం అందిస్తున్న పెన్షనర్లు

**ఉరవకొండ, మార్చి 9 ప్రభాతవార్త :** ఇటీవలి కాలంలో పెన్షన్ల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతున్నందున పెన్షనర్లు ప్రతినెలా పెన్షన్ కోసం ఎదురుచూస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ప్రతినెలా 1వ తేదీన పెన్షన్ జమ చేయాలని పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.క్రిష్టప్ప, కార్యదర్శి ఎన్.వెంకటస్వామి కోరారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా కమిటీల సూచనల మేరకు అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం దశలవారి పోరాటంలో భాగంగా గురువారం పట్టణంలోని స్థానిక తహశీల్దార్, సబ్ ట్రెజరీ కార్యాలయాల ముందు ఆందోళన నిర్వహించి తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, సబ్ ట్రెజరీ అధికారి డి.నాగేంద్రబాబుకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 01-01-2018 నుండి బకాయివున్న డీఆర్ అరియర్స్ వెంటనే చెల్లించి ప్రస్తుతం బకాయివున్న డీఆర్ విడుదలకు సత్వరం ఉత్తర్వులు విడుదల చేయాలని, 11వ పీఆర్సీ అరియర్స్ వెంటనే చెల్లించి పెన్షనర్లకు పే ట్యాక్సేషన్ స్టేట్‌మెంట్ ఇవ్వాలన్నారు. 11వ పీఆర్సీలోవున్న పలు అసంబద్ధముల సవరణలకు అనామలిస్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 01-07-2023 నుండి వేతన సవరణ అమలు చేయవలసి ఉన్నందున తక్షణం 12వ పే కమీషన్ ఏర్పాటు చేయుటకు ఉత్తర్వులివ్వాలన్నారు. హెల్త్ కార్డుపై క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ అన్నా ఆసుపత్రుల్లో అన్ని రోగాలకు అమలయ్యేలా ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లోవున్న మెడికల్ బిల్లులు తక్షణం చెల్లించాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు 492 మెడికల్ అండ్ హెల్త్ 27-09-2018 మేరకు ప్రతి సంవత్సరం పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు మాస్టర్ హెల్త్ చెకప్ అమలు చేయాలని కోరారు. పెన్షనర్లుకు సంబంధించిన నాన్ ఫైనాన్షియల్ ఐటమ్స్ అన్నింటినీ సీఎఫ్‌ఎంఎస్ హెర్‌బకు సంబంధం లేకుండా సంబంధిత ఖజానా అధికారికి పూర్తీ చేసేటట్లు చర్యలు చేపట్టాలన్నారు.

## 11న ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం

**అమరాపురం, మార్చి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వెంకటేశ్వరదేవాలయం సమీపాన ఎంపిపి పాఠశాల నందు 11 శనివారం జ్ఞాన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి బెంగళూరు సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బిపి. రాకేష్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి గెలుపు కోసం ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**అమరావపురం, మార్చి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రం లోని సరస్వతి విద్యా మందిరం, ప్రభుత్వ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాసవి విద్యామందిరం, జూనియర్ కళాశాలలో బిజెపి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరూరు రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మడకశిర మాజీ కన్వీనర్ ఇంచార్జ్ ఎన్. హనుమంతప్ప ల ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ సీహెచ్ హనుమంతరాయ, మండల బిజెపి యూత్ అధ్యక్షులు ఈరన్న, యువమోర్చ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ముఖ్యంగా దేశంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్ని వర్గాల వారిని ఆదుకోవడానికి దేశ అభివృద్ధి అనేక సంస్కరణలు తీసుకోచ్చి ప్రపంచంలోనే భారతదేశానికి గుర్తింపు తెచ్చారన్నారు. యువత గుర్తించి దేశ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

## టిడిపి ఎమెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

- టిడిపి శ్రేణులు విస్తృత ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

**రొద్దం, మార్చి 9 ప్రభాతవార్త :** టిడిపి పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపు కోసం శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి ఆదేశాల మేరకు రొద్దం మండలంలో టిడిపి శ్రేణులు ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు,తాలుకా కమిటిల అధ్యక్షులు చిన్నప్పయ్య, మండల కన్వీనర్ నరహరి, రాము, సానిపల్లి వెంకటేష్, సూరి, శంకర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రొద్దం మండల పెద్ద మంతూరు, సానిపల్లి నల్లూరు గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు, కళాశాలలు, పాఠశాలలు, సచివాలయాలకు వెళ్లి పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించి విజ్ఞప్తి చేశారు.

## గుత్తిలో అగ్నిప్రమాదం



అగ్ని ప్రమాదం జరిగిన దృశ్యం

**గుత్తి, మార్చి 9 ప్రభాతవార్త :** పట్టణం లోని రాజీవ్‌సర్కిల్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం సంభవించింది. చలిమంట కోసం వేసిన మంట నిప్పురాసుకుని రెండు బంకులు కాలిపోయాయి. అదేవిధంగా టింబర్ డిపోలో వున్న రీపర్లు అగ్నికి ఆహుతయ్యాయి. మంటలు వ్యాపించడంతో ట్రాన్స్‌ఫార్మర్‌కు నిప్పంటుకుని ఆస్తినష్టం సంభవించింది. ఆయా సంఘటనలో దాదాపు 70 వేల రూపాయల మేర ఆస్తినష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు విద్యుత్‌శాఖ సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్‌ను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేశారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ స్పందించి నీటి ట్యాంకర్లను పంపి మంటలు ఆర్పివేయించారు.

## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి





చైర్‌పర్సన్ వన్నూర్‌బీ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, మార్చి 9 ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ ఆకాంక్షించారు. అనంతపురం రోడ్డులో వున్న మహాత్మా జూనియర్ కళాశాల 12వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు, సంరక్షులు పెట్టుకున్న ఆశలు వమ్ము చేయక విద్యాభ్యాసం కొనసాగించాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేర్చే బాధ్యత పిల్లలపై వుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ధనుంజయ, షరీఫ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చట్టసభలో ప్రశ్నించే వారికే పట్టం కట్టండి



ఎస్ఐ బాబ్జాన్‌ను ఓటు అభ్యర్థిస్తున్న సిఐటియు నాయకులు

**వుట్టపర్తిటౌన్, మార్చి 09, ప్రభాతవార్త :** చట్టసభల్లో ప్రశ్నించే నాయకులు లేకపోతే అరాచకం రాజ్యమేలుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమస్యలపై పోరాడే నాయకులకే పట్టం కట్టాలని, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని అన్ని ప్రభుత్వ శాఖలు, పాఠశాలలు, సచివాలయాలు, మున్సిపాలిటీ ఉద్యోగులతో ప్రజా సంఘాలనాయకులు కలసి పిడిఎఫ్ బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకుడు ఇంతియాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్‌లు మాట్లాడుతూ, ప్రజల పక్షాన ఉపాధ్యాయుల పక్షాన నిలబడి ప్రశ్నించే నాయకులకు అవకాశం ఇవ్వకుంటే అవినీతి అక్రమాలు,అరాచకం రాజ్యమేలుతుందని హెచ్చరించారు. ఓటు హక్కు ఉన్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పార్ట్‌టైం ఉద్యోగులందరూ ఒక్కసారా ఆలోచించి ఓటు వేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రైవేటీ కరణ విధానాల వల్ల ఉద్యగులకు భద్రత లేదన్నారు. ఉద్యోగుల పక్షాన ప్రశ్నించే వారు ఉండాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ, కార్మిక సంఘాల నాయకులు పైపల్లి గంగాధర, రామకృష్ణ, కదిరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి రెవెన్యూ అధికారులు నిరసన



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న రెవెన్యూ ఉద్యోగులు

**పెనుకొండ, మార్చి 9 ప్రభాతవార్త :** ఉద్యోగుల సమస్యల సాధన కోసం అమరావతి జేఏసి పిలుపు మేరకు గురువారంరెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని రెవెన్యూ ఉద్యోగులు డిమాండ్ చేశారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో ఇంటిలోని వస్తువులు దగ్ధం - రూ.4 లక్షల ఆస్తినష్టం

-కరెంట్ అధికారుల నిర్లక్ష్యం కారణమంటున్న బాధితులు



షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయిన గృహోపకరణాలు



కాలిపోయిన దుస్తులు,దుప్పట్లు

**గోరంట్ల, మార్చి 9 ప్రభాతవార్త :** మండలంలోని మందలపల్లి పంచాయతీ వేంరెడ్డిపల్లి గ్రామంలో నేసే రామకృష్ణప్ప నివాసం వుంటున్న సిమెంట్ రేకుల షెడ్డు ఇంటిలో గురువారం పట్టపగలు ఎవరూలేని సమయంలో షార్ట్‌సర్క్యూట్‌తో ఇంటిలోని వస్తువులు కాలిబూడిదయినట్లు బాధితుడు తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు ఉదయం వ్యవసాయపనుల మీద బోరు వద్దకు వెళ్లామని ఇంటిలో తమ కుమార్తె బాలింతరాలు వుండేదని, ఆసుపత్రి పనిమీద హిందూపురంకు వెళ్లగా షార్ట్‌సర్క్యూట్ జరిగిందని దీంతో ఇళ్లు అంటుకుందని పక్కన వున్న వారు చెప్పడంతో హుటాహుటిన గ్రామంలోకి వచ్చి చూసే సరికి ఇంటిలో టివి, ఫ్రిడ్జ్, బట్టలు, వంట సామాగ్రి, తినడానికి వున్న బియ్యం తదితర సరుకులు బ్యాగులో వున్న 20 వేల రూపాయల నగదు దగ్ధమైందన్నారు. దీంతో దాదాపు 4 లక్షల రూపాయల వరకు ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. ఇంటిలో ఇనడానికి తిండి గింజలు లేక నిరాశ్రయులమయ్యామని కట్టుకున్న బట్టలు తప్ప ఇంటిలో ఏ వస్తువు కూడా లేదని దయచేసి ప్రభుత్వం తమను ఆదుకుని ఆర్థిక సాయం చేయాలని రామకృష్ణ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. ఈ సంఘటన జరిగిన సందర్భంలోనే గ్రామంలో వున్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నిప్పు పడడంతో ఉన ప్రాంతమంతా అంటుకుని మంటలు చెలరేగాయి. అంతలోనే గ్రామ ప్రజలు నీటితో మంటలు ఆర్పారు. మంటలు ఆర్పారు కాబట్టి సరిపోయింది ట్రాన్స్‌ఫార్మర్ అంటుకుని వుంటే పెను ప్రమాదం జరిగేదని గ్రామస్తులు వాపోయారు. విద్యుత్ ఘటనలపై ఇన్ని జరుగుతున్నా విద్యుత్ అధికారులు మాత్రం మండల పరిధిలో ఎన్నో ఏళ్ల నాటి వైర్లు, చేతికందుతున్న వైర్లు, ఎప్పుడప్పుడు పడిపోయేలా వున్న విద్యుత్‌స్తంభాలు వున్నా కూడా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వుంటున్నారని ఇలాంటి ఘటనలు జరిగినా కూడా ఏదో నిర్లక్ష్య దోరణితో వ్యవహరిస్తున్నారని కనీసం గ్రామాల వద్ద వున్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంపచెట్లు పెరిగినా ఎండు గడ్డి వున్న కనీసం వాటిపై కన్నెత్తి చూసిన పాపానపోలేదని ప్రస్తుతం ఎండాకాలం కావడంతో ఇలాంటి సంఘటనలు ఎన్ని జరుగుతాయోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా విద్యుత్ అధికారులు గ్రామాల్లో వీటిపై దృష్టి సారించి కరెంట్‌స్తంభాలు, విద్యుత్ లైన్ల మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ చెట్లు, కంపచెట్లు, ఎండుగడ్డి లేకుండా చూడాల్సిన బాధ్యత విద్యుత్ అధికారులపై వుందని ప్రజలు వాపోతున్నారు.

## ముగిసిన పశువుల సంత వేలం పాట

- రికార్డు స్థాయి ధర పలికిన పశువుల సంత



వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ, మార్చి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ప్రతి ఏటా నిర్వహించే పశువుల సంత కూరగాయల సంత దినసరి బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్‌లకు వేలం పాట నిర్వహించారు. అత్యధికంగా గుడిబండ మార్కెట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పశువుల సంత అత్యధికంగా 86లక్షల 30వేల రూపాయలకు గుడిబండకు చెందిన భోజరాజు వేలం పాటలో పాడి దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనకు సర్పంచు కరుణాకర్‌గౌడ్, ఈఓఆర్డి నాగరాజునాయక్ పూలమాలతో సత్కరించారు. అదే విధంగా కూరగాయల సంత 3 లక్షల 44 వేలకు లక్ష్మయ్య, బస్టాండ్ 2 లక్షల 3వేలకు భోజరాజు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కరుణాకర్‌గౌడ్, పంచాయితీ కార్యదర్శి నాగరాజునాయక్, ఎస్ఐ మునిప్రతాప్, ఎంపిపి రాధమ్మ, జడ్పిటిసి భూతరాజు, సుదాకర్; మాజీ ఎంపిపి ఎల్‌కె నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాస విత్తనాల పంపిణీ



పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేస్తున్న డాక్టర్ రమేష్

**బెలుగుప్ప, మార్చి 9 ప్రభాతవార్త :** మండల పరిధిలో వెంకటాద్రి పల్లి, గంగవరం గ్రామాల్లో గురువారం పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. మండలానికి వెయ్యి కెజిలు వచ్చాయని, ప్రతి ఒక్క రైతు పశుగ్రాస విత్తనాలను తీసుకోవాలని ఒక కెజి 23 రూపాయలు అవుతుందన్నారు. 5 కెజిలు 15 రూపాయలని తెలిపారు. కావాల్సిన వారు వెటర్నరీ ఆసుపత్రి వద్దకు వస్తే పంపిణీ చేస్తామని తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు వెంకటాద్రిపల్లి, గంగవరం గ్రామాలకు పంపిణీ చేశామన్నారు.

## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికలప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**కుందుర్పి, మార్చి 9 ప్రభాతవార్త** కుందుర్పిలో 3వ రోజు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13వ తేది జరగన్ను పశ్చిమ రాయలసీమ వైఎస్ఆర్‌సిపి బలపర్చిన అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను, ఉపాధ్యాయులను కుందుర్పి మండల కేంద్రంలో పట్టభద్రుల ప్రతి గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సర్పంచు మారుతీశ్వరి రామ్మూర్తి, ఎంపిటిసి గంగమ్మ హనుమంతరాయుడు, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మణమూర్తి, సచివాలయ కన్వీనర్లు నాగలక్ష్మి, మంగళ్ల నాగరాజు, సురేష్, మండల పోలింగ్ బూత్ ఇన్‌చార్జ్ ఆలూరు నరేష్, డీలర్స్ రాజు తిప్పయ్య, నాయకులు అన్వేష్, రేవన్న, గంగాధర, పట్టభద్రులు కిషోర్, మంజునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొని, మీ అమూల్యమైన ఓటుని వైఎస్ఆర్ సిపి పార్టీ బలపర్చిన అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి వేసి వేయించి గెలిపించాలని కోరారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌ను పరామర్శించిన ఉపాధిహామీ సిబ్బంది

**గుడిబండ, మార్చి 9 ప్రభాతవార్త**



ఫీల్డ్ అసిస్టెంట్‌ను పరామర్శించిన ఉపాధి హామీ సిబ్బంది

మండల పరిధిలోని కెఎన్‌పల్లి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తిప్పేస్వామి ఇటీవల ఉపాధి హామీ పనులు పర్యవేక్షణానికి వెళుతూ ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో గాయపడ్డారు. హిందూపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఉపాధిహామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ తిప్పేస్వామికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించి పరామర్శించారు. అలాగే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపివో భార్గవి, ఈసీ లక్ష్మానాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు మారేగౌడ్, రామకృష్ణ, తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## రూ.53.33 కోట్లతో బళ్లారి నగరపాలికె బడ్జెట్

**బళ్లారి, మార్చి09, ప్రభాతవార్త ;**



బళ్లారి నగరపాలికె బడ్జెట్ అంశాలను వివరిస్తున్న మేయర్ ఎం.రాజేశ్వరి

బళ్లారి మహానగరపాలికె వార్షికబడ్జెట్ సమావేశం నగరంలోని జిల్లా పంచాయతీ సభాభవనంలో గురువారంనాడు జరగగా, మేయర్ ఎం.రాజేశ్వరి 2023-24 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సుమారు రూ.153.33 కోట్ల వ్యయంతో బడ్జెట్‌ను ప్రకటించిన ఆమె నగరంలో వివిధ అభివృద్ధి పనులకు, తాగునీరు, డ్రెయినేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, స్వచ్ఛత, చెత్త వాహనాల సమీకరణ తదితర మౌలిక సదుపాయాల కల్పనకై కేటాయించిన నిధుల వివరాలను వివరించారు. వ్యర్థ పదార్థాలు, చెత్త సేకరణ, నిర్వహణ వినియోగం రుసుము నుంచి రూ.4.20 కోట్లు, నగరపాలికె వ్యాపార సముదాయాల కాంప్లెక్స్ నుంచి రూ.1.04 కోట్లు బాడుగలు, ఫ్యాక్టరీల లైసెన్సు కేటాయింపు నుంచి రూ.1.05 కోట్లు, సార్వజనికుల కుళాయి కనెక్షన్ల నీటి పన్ను నుంచి రూ.19 కోట్లు, శుద్ధీకరించిన మురికినీరు వినియోగం నుంచి రూ.3.56 కోట్లు, ఎస్ఎఫ్‌సీ నుంచి రూ.8.93 కోట్లు, ఆస్తి పన్ను నుంచి రూ.45 కోట్లు, ప్రకటనల పన్ను నుంచి రూ.96 లక్షలు ఆదాయం రాబడిగా నిరీక్షిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ ఉద్యోగుల వేతనానికి రూ.23.24 కోట్లు, పత్రికల ప్రకటనలకు రూ.94 లక్షలు, కన్నడ సాహిత్య సమ్మేళనానికి రూ.3 లక్షలు, బళ్లారి ఉత్సవానికి రూ.10 లక్షలు, ఇందిరాక్యాంటీన్‌ల నిర్వహణకై రూ.2.32 కోట్లు, విద్యుత్‌శవాగారానికి రూ.30 లక్షలు, నగర సౌందరీకరణకు రూ.2.30 కోట్లు, వీధి దీపాలు, మొదలైన విద్యుత్ వినియోగానికి రూ.22 కోట్లు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ నిధికి రూ.1.53 కోట్లు, వివిధ సర్కిళ్లలో సుందర చెట్లు, పార్కు అభివృద్ధికి రూ.50 లక్షలు, అండర్ డ్రెయినేజీ పైపులైన్ మార్గాలకు రూ.4.50 కోట్లు, నీటి సరఫరా పైపులకు రూ.1.60 కోట్లు, ఉద్యానవనాల అభివృద్ధికి రూ.1.25 కోట్లు, ఓపెన్ డ్రెయినేజీ, కల్వర్టుల నిర్మాణానికి రూ.5.55 కోట్లు, రోడ్ల సుందరీకరణకు రూ.1.50 కోట్లు, శ్మశానాల కాంపోడ్‌లకు రూ.10 కోట్లు, మహాత్మాగాంధీ వికాస్ యోజనకు రూ.30 కోట్లు, ఫుట్‌పాత్‌ల అభివృద్ధికి రూ.21 కోట్లు, అమృత్‌యోజనకు రూ.10 కోట్లు, రోడ్లపై గుంతలు పూడ్చివేతకు రూ.2 కోట్లు కేటాయించినట్లు వివరించారు. వెట్‌వెల్‌ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారా? అని ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి సభలో ప్రశ్నించగా, ఇందుకు కేఎంఈఆర్‌సీ గ్రాంటు నిధుల కింద ఈ పనులు చేసుకోవచ్చునని కమిషనర్ రుద్రేష్ చెప్పారు. ఆటో స్టాండ్‌లను క్రమపద్ధతిగా ఉంచేందుకు ప్రతిపక్ష నాయకుడు సి.ఇబ్రహీంబాబు ప్రశ్నించగా పోలీసులు సూచించిన చోట పార్కింగ్ స్థలాలను గుర్తిస్తామని, అనధికృతంగా ఆటోలు పార్కింగ్ చేయడాన్ని తొలగిస్తామని, దీనిపై పరిశీలన చేపడతామన్నారు. సభలో స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, స్థాయిసమితి అధ్యక్షులు రామాంజనేయులు, లెక్క పరిశోధక అధ్యక్షుడు శ్రీనివాస్‌మోత్కర్, రాజశేఖర్, కార్పొరేటర్‌లు కోనంకి తిలక్, హనుమంతు, హనుమంతుగుడిగంటి, ఇబ్రహీంబాబు, కాంగ్రెస్ కార్పొరేటర్‌లు ఎం.ప్రభంజన్‌కుమార్, వివేక్(విక్కీ) తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారిలో ద్వితీయ పీయూ పరీక్షలు ప్రారంభం



పీయూ పరీక్ష రాసేందుకు సిద్ధమైన విద్యార్థులు

**బళ్లారి, మార్చి09, ప్రభాతవార్త ;**

రాష్ట్రవ్యాప్తంగా పీయూ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో బళ్లారి నగరంతో పాటు జిల్లాలోని 16 కేంద్రాల్లో ద్వితీయ పీయూ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షల ప్రారంభానికి ముందే కేంద్రాల వద్దకు విద్యార్థులు హాల్ టికెట్లతో పరీక్షా కేంద్రాల వద్ద క్యూ కట్టి నిలబడడం కనిపించింది. జిల్లాలో 15,813 మంది విద్యార్థులు పీయూ పరీక్షకు హాజరయ్యారు. బళ్లారి తాలూకాలో 10, సిరుగుప్ప, సండూరు తాలూకాల్లో 02, కంప్లీ, కురుగోడు తాలూకాల్లో 01 చొప్పున పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. జిల్లాలో 19 ప్రభుత్వ, 47 ప్రయివేట్ కాలేజీలతో పాటు 74 కాలేజీల నుంచి 12,194 మంది కొత్త విద్యార్థులు కాగా, 2808 మంది సప్లిమెంటరీ విద్యార్థులు కాగా, 811 మంది విద్యార్థులు ప్రయివేట్ విద్యార్థులుగా పరీక్షలు రాస్తున్నట్లు పీయూ బోర్డు అధికారులు తెలిపారు.

## 9 మంది జూదరులు అరెస్టు

**అగళి, మార్చి 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హనుమనపల్లి పొలి మేర్లలో బొమ్మా..బొరుసు ఆడుతున్న 9 మందిని ఎస్సై లావణ్య, ఎఎస్ఐలు బషీర్, శ్రీరాములు, సిబ్బంది అరెస్టు చేసి జూదం ఆడుతున్న వారి నుంచి 7వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో పేకాట జూదం, ఇసుక అక్రమ రవాణా, బొమ్మా.. బొరుసు, అక్రమ మద్యం లాంటి చర్యలకు ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని, ఉగాది పండుగ సీజన్ కావడంతో ఈ ప్రాంతంలో పేకాట జూదం అధికంగా ఉంటుందని, అందుకే ముందస్తుగా దాడులు మొదలు పెట్టినట్లు ఎస్సై తెలిపారు.

